

# రానున్న రెండు నెలల్లో మరో 11 పాలిటెక్నిక్ లకు ఎన్‌బీఏ

రానున్న రెండు నెలల్లో మరో 11 పాలిటెక్నిక్ లకు ఎన్‌బీఏ లభించే అవకాశం ఉందని, ఇందుకు సంబంధించిన పనులు వేగంగా సాగుతున్నాయని సాంకేతిక విద్యా శాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి తెలిపారు. నేషనల్ బోర్డు ఆఫ్ అక్రిడిటేషన్ గుర్తింపు సాధనలో భాగంగా చేస్తున్న కార్యక్రమాలు ప్రభుత్వ పాలిటెక్నిక్ లకు నూతనత్వాన్ని ఆపాదిస్తున్నాయన్నారు. విద్యార్థులకు ఉపాధి ఏ మేరకు లభిస్తుందన్న దానిని కూడా ఎన్‌బీఏ పరిగణనలోకి తీసుకుంటుదని, ఆ క్రమంలో వారికి తక్షణం ఉద్యోగాలు లభించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. అదనవు అన్ లైన్ కోర్సులు కూడా అందుబాటులోకి వచ్చాయని పేర్కొన్నారు. అయా కళాశాలలోని అన్ని విభాగాలు ఆధునికతను సంతరించుకున్నాయన్నారు. పరిసరాల పరిశుభ్రతతో మొదలు భవనాలకు రంగులు వేయటం, ప్రయోగశాలల ఆధునీకరణ, విద్యార్థులకు వసతుల మెరుగు, సిబ్బంది రేషనలైజేషన్ ఇలా మార్పులకు ఆస్కారం ఏర్పడిందన్నారు. విద్యార్థుల వసతి గృహాలు సైతం మెరుగు పరిచామని, ఫలితంగా ఒక కొత్త ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థ నడిచేందుకు మార్గం సుగమమైందని సాంకేతిక విద్యా శాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి తెలిపారు.

# బేతంచెర్లలో రెండు రైల్ ఓవర్ బ్రిడ్జిల ఏర్పాటుకు కృషి



● టీడీపీ నాయకుల మాటలు..నీటి మీద రాతలు ● డోన్ ఇన్చార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి మాటలను సొంత పార్టీ నేతలే నమ్మడం లేదు ● గుడులు, బడులు, రహదారులు, ప్రభుత్వ భవనాలు కట్టడం అభివృద్ధి కాదా? ● రూ.350 కోట్లతో వాటర్ గ్రిడ్ ద్వారా నెలరోజుల్లో ఇంటింటికీ తాగునీరు ● చేసేది చెప్పని, చెప్పింది చేయని పార్టీ టీడీపీ ● బేతంచెర్లలో 4వ గ్రామ సచివాలయ ప్రారంభోత్సవంలో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్

నంద్యాల, సూర్య బ్యూరో ప్రతినిధి : బేతంచెర్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను రైల్వే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే రెండు రైల్ ఓవర్ బ్రిడ్జిల ఏర్పాటుకు కృషి చేయనున్నట్లు ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వెల్లడించారు. రూ.350 కోట్లతో వాటర్ గ్రిడ్ నిర్మాణం పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. నెల రోజుల్లో బేతంచెర్లకు స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేస్తామని పునరుద్ఘాటించారు. బేతంచెర్ల పట్టణంలోని రైల్వే గేటు సమీపంలో రూ.40 లక్షలతో కొత్తగా నిర్మించిన సచివాలయ భవనాన్ని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రారంభించారు. అందుకు సంబంధించిన పైలాన్ ను స్థానిక వైఎస్ఆర్సీపీ నాయకులతో కలిసి మంత్రి ఆవిష్కరించారు. పారిశ్రామికవేత్త, సచివాలయ స్థల దాత ఈ.వి సుజాత శర్మకు ఈ సందర్భంగా ఆర్థిక మంత్రి బుగ్గన కృతజ్ఞతలు తెలిపారు.

చేసేది చెప్పదు..చెప్పింది చేయదు..అదే టీడీపీ నైజం : సచివాలయ ప్రారంభోత్సవం అనంతరం ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ తెలుగుదేశం పార్టీ, నాయకుల తీరుపై ధ్వజమెత్తారు. తెలుగుదేశం పార్టీ , ఆ పార్టీ డోన్ ఇన్చార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి ఇచ్చే హామీలు నీటిమూటలన్నారు. నిత్యావసరల ధరల పెరుగుదలను వైఎస్ఆర్సీపీ ప్రభుత్వానికి అంటగట్టడం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. కోవిడ్-19 సంక్షోభంలో కూడా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమం ప్రవాహంలా కొనసాగిందన్నారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ టీడీపీ నిర్వహిస్తోన్న చంద్రబాబు షూరిటీ-భవిష్యత్ కు గ్యారంటీ' కార్యక్రమం ఓ బూటకం అన్నారు. 2014లో పొదువు మహిళల రుణాలను మాఫీ చేస్తామడం, ఎన్నికలకు ముందు పసువు-కుంకుమ , రైతు రుణమాఫీపై అనేకమార్లు మాట మార్చడమే అందుకు నిదర్శనమన్నారు. చరిత్రలో ఏనాడూ మాట మీద నిలబడని నారా వారా ప్రజల భవిష్యత్ కు గ్యారంటీ? అంటూ మంత్రి ప్రశ్నించారు. హామీలను తగ్గించి, కుదించి, గెలిచిన మరుక్షణమే మాట మార్చే నారా వారా ష్యూరిటీ? అంటూ నిలదీశారు. అమ్మఒడి, చేయూత, చేదోడు, రైతు భరోసా, సామాజిక పెన్షన్ల పెంపు లాంటివెన్నో వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ చిత్తశుద్ధిని ప్రతిబింబిస్తాయన్నారు.

సొంతపార్టీ నేతలే నమ్మని వారి హామీలను ప్రజలు నమ్ముతారా? : డోన్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న రేషన్ కార్డు దారులకు ఒక్కొక్కరికి సెంటున్నర చొప్పున 32 వేల కుటుంబాలకు ప్లాట్లు ఇవ్వాలంటే 785 ఎకరాలు అవసరమని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పేర్కొన్నారు. ప్రభుత్వం ఇస్తుందా? వ్యక్తిగతంగా హామీ ఇచ్చిన వారిస్తారో ప్రజలకు స్పష్టతనివ్వాలన్నారు. ఒక్క బేతంచెర్ల పట్టణంలోని ప్రజలకు ఇళ్ల స్థలాలివ్వాలన్న 300 ఎకరాలకు సగటున రూ.300 కోట్లు సుబ్బారెడ్డి ఇస్తారా అని ప్రశ్నించారు. సొంత పార్టీ నేత, మాజీ మంత్రి కే.ఈ ప్రభాకర్ కూడా ధర్మవరం సుబ్బారెడ్డి మాటలను నమ్మే పరిస్థితి లేదన్నారు. 40 ఎకరాలున్న సుబ్బారెడ్డి 785 ఎకరాలు ఎలా ఇస్తావని అడగడంతో పాటు ఆచరణ సాధ్యం కాని హామీలిచ్చే సుబ్బారెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేసిన పరిస్థితులను మంత్రి బుగ్గన ప్రస్తావించారు. సొంత పార్టీ నాయకులే నమ్మని టీడీపీ నాయకులని, వారి హామీలను ప్రజలు నమ్మరన్నారు. బీ.పి శేషారెడ్డి పీ.హెచ్.సీ ని సీ.హెచ్.సీగా మరింత అభివృద్ధి చేశామన్నారు. బీసీ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల,ఐ.టీ.ఐ, పాలిటెక్నిక్ నిర్మించడం అభివృద్ధి కాదా? చెప్పాలన్నారు. ముఖ్యమంత్రికి డోన్ ప్రజల మీదున్న అభిమానం, నా మీద నమ్మకానికి నిదర్శనమే అభివృద్ధికి విజయానికి కారణమన్నారు. అంతకు ముందు బేతంచర్ల వైసీపీ నాయకులు బాబుల్ రెడ్డి కర్నూలు పట్టణంలోని మోడ్రన్ ఐ హాస్పిటల్ లో కళ్ళకి శస్త్ర చికిత్స చేయించుకున్న నేపథ్యంలో ఆర్థిక శాఖ మంత్రి గల రాజేంద్రనాథ్ స్వయంగా వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బేతంచెర్ల మున్సిపల్ ఛైర్మన్ చలం రెడ్డి, ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ మురళీకృష్ణ, ఉర్దూ కమిటీ సభ్యులు ముర్తూజావలి, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఖాజా, ఎంఆర్వో నరేంద్రనాథ్ రెడ్డి, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలనకు పెద్దపీట



ఎన్టీఆర్ జిల్లా, సూర్య బ్యూరో ప్రతినిధి : వైద్యం, విద్య, పేదరిక నిర్మూలనకు ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పెద్దపీట వేస్తూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పరిపాలన కొనసాగిస్తున్నారని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. కొండపల్లి మున్సిపాలిటీలో 80 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన డాక్టర్ వైఎస్ఆర్ పట్టణ ఆరోగ్య కేంద్రం భవనాన్ని వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.టి కృష్ణబాబు తో కలిసి మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ శనివారం ఉదయం ప్రారంభించారు. ఆరోగ్య కేంద్రంలో కల్పించిన వసతులను, వైద్య ఆరోగ్య సేవలను, ఉచితంగా అందజేసే మందులను పరిశీలించారు. ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ మాట్లాడుతూ పేదవర్గాలు, కార్మికులు, కష్టజీవులు ఎక్కువగా నివసించే కొండపల్లి ప్రాంతంలో రెండు పట్టణ ఆరోగ్య కేంద్రాలు నిర్మించినట్లు వెల్లడించారు. మైలవరం నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్న ఎం.టి కృష్ణబాబు గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మైలవరం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి, కందులపాడు నుంచి నాగులూరు వరకు బీటీ రహదారి విస్తరణకు నిధులు మంజూరు చేశారన్నారు. వైద్యఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు : ఇది పేదల ప్రభుత్వం అన్నారు. సీఎం జగనన్న నాయకత్వంలో వైద్యఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయన్నారు. వైఎస్సార్ అర్బన్ ఆరోగ్యకేంద్రాలతో ప్రతి ఇంటికీ కిలోమీటరున్నర దూరంలో వైద్యంతోపాటు, స్పెషాలిటీ వైద్యసేవలు, గర్భిణులకు ప్రత్యేక వైద్యసేవలు, ఇన్‌పేషెంట్ విభాగమూ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. జగనన్న ఆరోగ్య సురక్షతో పేదల ఆరోగ్యం గురించి ముందస్తుగా జాగ్రత్తలు చేపట్టినట్లు వెల్లడించారు. వైఎస్సార్ ఆరోగ్య శ్రీ ద్వారా కార్పోరేట్ వైద్యాన్ని పేదలకు ఉచితంగా అందిస్తున్నట్లు వెల్లడించారు.

# నిరుద్యోగ భృతి ఎక్కడ?

● ఇచ్చిన వాగ్దానాన్ని కేసీఆర్ నిలబెట్టుకోలేదు ● కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం.. మూడు ఒక్కటే ● ఎస్సీ, ఎస్టీ, బీసీల అభ్యున్నతికి కృషి చేస్తాం ● మైనార్టీలకు ఇచ్చిన 4శాతం రిజర్వేషన్లు రద్దు చేస్తాం ● కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా



పటాన్‌చెరు: నిరుద్యోగులకు రూ.3,016 భృతి ఇస్తామన్న వాగ్దానాన్ని కేసీఆర్ నిలబెట్టుకోలేదని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. దళితులకు 3 ఎకరాల భూమి ఇస్తామన్న ఆయన హామీ ఏమైందని ప్రశ్నించారు. దేశంలో రెండున్నర కోట్ల ఉద్యోగాలు ఇస్తే.. ఒక్క పేపర్ కూడా లీక్ కాలేదని, కానీ తెలంగాణలో మాత్రం పేపర్ లీకేజీలతో నిరుద్యోగుల నోట్లో కేసీఆర్ మట్టి కొట్టారని విమర్శించారు. పటాన్‌చెరులో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో అమిత్ షా మాట్లాడారు.

కాంగ్రెస్‌కు ఓటు వేస్తే.. భారాసకు వేసినట్లేనని అమిత్‌షా విమర్శించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి 18 మంది ఎమ్మెల్యేలు గెలిస్తే.. అందులో 12 మంది భారాసలో చేరిపోయారన్నారు. భారాస ప్రభుత్వం మైనార్టీలకు 4శాతం రిజర్వేషన్లు ఇచ్చిందని చెప్పారు. భాజపా అధికారంలోకి వచ్చిన వెంటనే దానిని రద్దు చేసి.. ఎస్సీ, ఎస్టీ, బీసీల అభ్యున్నతికి కృషి చేస్తామని చెప్పారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామన్నారు. తెలంగాణ ప్రజలకు ఓట్లు అడిగే హక్కు భారాస పార్టీకి లేదని అన్నారు. భాజపా అధికారంలోకి వస్తే.. బీసీని సీఎం చేస్తామని పునరుద్ఘాటించారు. భారాస ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఓటర్లకు అమిత్‌షా పిలుపునిచ్చారు.

మిగులు ఆదాయం ఉన్న ఈ రాష్ట్రం బీఆర్ఎస్ పాలనలో దివాలా తీసింది. ఈ పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం అవినీతికి పాల్పడింది. ఉద్యోగాలు భర్తీ చేయలేదు. లక్ష రుణమాఫీ చేయలేదు. నిరుద్యోగ భృతికి యువత నోచుకోలేదు. కేజీ టూ పీజీ ఉచిత విద్య గాలికి వదిలేశారు. ప్రతీ జిల్లాలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి హామీ నెరవేరలేదు. గ్రానైట్ కుంభకోణంలో వందల కోట్ల అవినీతి జరిగింది. సెప్టెంబర్ 17 నిర్వహణపై మాట ఇచ్చి తప్పారు. స్వరాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. తెలంగాణలో పేదలు, రైతులు, విద్యార్థులు నిరాశలో ఉన్నారు. ఈ రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని మార్చాలని బలంగా అనుకుంటున్నారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం.. ఈ మూడు ఒక్కటే. ఎన్నికల ముందు వేర్వేరు కండువాలతో వస్తారు.. ఎన్నికలయ్యాక కలిసిపోతారు. కాంగ్రెస్‌కు ఓటేసినా.. బీఆర్ఎస్, ఎంఐఎంలకు ఓటేసినట్లే. బీజేపీ పాలనలో అవినీతి ఉండదు. గత తొమ్మిదేళ్లలో బీజేపీ నెరవేర్చిన హామీలను చూడండి. తెలంగాణ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉంది. దేశంలో ఎక్కడా లేని విధంగా మతపరమైన రిజర్వేషన్లు అమలు చేస్తున్నాం. బీజేపీ అధికారంలోకి వచ్చాక ముస్లిం రిజర్వేషన్లు తీసేస్తాం. బీసీ నేతను ముఖ్యమంత్రిని చేస్తాం. విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహిస్తాం. డబుల్ ఇంజన్ ప్రభుత్వానికి ఒక్క అవకాశం ఇవ్వండి. ఈ ఎన్నికలు తెలంగాణకు చాలా కీలకం. మీ ఓటు మీ ఎమ్మెల్యేను ఎన్నుకోవడం కోసం మాత్రమే కాదు.. భారత దేశ భవిష్యత్తును నిర్ణయిస్తుందని గుర్తించాలి అని తెలంగాణ ఓటర్లను అమిత్ షా కోరారు.

# తెర ముందు తమ్ముడు.. తెర వెనక జగన్



అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : తెర ముందు తమ్ముడు, తెర వెనుక అన్న అన్నట్లుగా రాష్ట్రంలో ఇసుక దోపిడీకి జగన్ తెర లేపారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్ బాబు వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి పేషీ ఆధ్వర్యంలో జరిగే ఇసుక కుంభకోణంలో తెర ముందు ముఖ్యమంత్రి సోదరుడు అనీల్ ఉంటే, తెర వెనుక ఉంది జగన్మోహన్ రెడ్డి ఉన్నారని ఆరోపించారు. ఈ నాలుగున్నరేళ్లలో సాగిన ఇసుక దోపిడీ ఒక ఎత్తతే వచ్చే ఆరు నెలలు సాగే దోపిడీ మరో ఎత్తన్నారు. టెండర్ డాక్యుమెంట్‌లో ఏముందో కూడా తెలుసుకోవటానికి వీలులేకుండా చేశారన్నారు. టెండర్ డాక్యుమెంట్‌లో ఏముందో తెలుసుకోవాలంటే దేశంలో ఎక్కడా లేని విధంగా 29.5 లక్షల రూపాయల ధర నిర్ణయించడం దోపిడీ కాక మరేంటని ప్రశ్నించారు. దోపిడీ కోసమే వెంకట్‌రెడ్డిని ఏపీఎండీసీ ఎండీగా తీసుకొచ్చారన్నారు. మార్చి నెలలోనే హరిత ట్రిబ్యునల్ ఇసుక తవ్వకాలు నిషేధించినా ఆదేశాలను బేఖాతరు చేశారన్నారు. నిబంధనలు అన్నీ ఉల్లంఘించి ఇసుక దోపిడీ చేస్తూ చంద్రబాబుపై ఎదురు కేసు పెట్టటం సిగ్గనిపించట్లేదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుక అక్రమాలు, బిల్లుల చెల్లింపులపై తమ ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం లేక తప్పించుకు తిరుగుతున్నారన్నారు. ఇసుక తవ్వకాలపై దొంగ వే బిల్స్ విషయంలో కలెక్టర్ల నుంచి అధికారులంతా బలికావాల్సిందే అని నక్కా ఆనంద్ బాబు పేర్కొన్నారు.

# హింస లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలి

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : రోజు రోజుకూ సమాజం లో మహిళలు, బాలికలపై పెరుగుతున్న దాడులు, హింసపై ప్రతి ఒక్కరిలోనూ అవగాహనను కల్పింకడం ద్వారా వారు బయటకు వచ్చి తమకు జరిగిన అన్యాయం గురించి రిపోర్ట్ చేసేవిదంగా మహిళలు, బాలికలను చైతన్య పరచవలిసిన అవసరం మహిళా సంఘాలు, ప్రభుత్వం పై ఉందని అక్రమ రవాణా భాదిత మహిళల ఫోరం విముక్తి రాష్ట్ర అధ్యక్షురాలు ఏం.అపూర్వ అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా హింస వ్యతిరేక దినం సందర్భంగా స్థానిక రాజరాజేశ్వరి పేట లో విముక్తి మరియు హెల్ప్ సంస్థలు సంయుక్తంగా భాదిత మహిళలు తో అవగాహనా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అపూర్వ మాట్లాడుతూ కాలం ఎంత మారుతున్నా స్త్రీ, పురుషుల మధ్య అసమానతలు కొనసాగుతునే ఉన్నాయి. ముక్యంగా అక్రమ రవాణా మరియు వ్యాపార లైంగిక దోపిడీ కి గురైన మహిళపై హింస అనేది చాలా దారుణంగా జరుగుతూ ఉందని అన్నారు. మహిళలపై హింస అనేది మానవ హక్కుల ఉల్లంఘన క్రిందకే వస్తుంది అని అంటూ ఇది చట్టాల లో మహిళల పట్ల ఉన్న వివక్షకు ఉదాహరణ అని అన్నారు. విముక్తి రాష్ట్ర కార్యదర్శి పుష్పవతి మాట్లాడుతూ మహిళలపై హింస అనేది ప్రపంచ మహమ్మారిగా కొనసాగుతోందని, దీనికి నివారణ చర్యలు వెంటనే ప్రభుత్వాలు తీసుకోవలిసి ఉందని అన్నారు. అలాగే హింస లేని ప్రపంచాన్ని సృష్టించడం కూడా అంతే అవసరం.

# రైతుబంధుకు కాంగ్రెస్ మోకాలడ్డు



● చివరకు న్యాయమే గెలిచింది ● రెండు రోజులు సెలవు, వారు ఉదయం కల్లా రైతుబంధు డబ్బులు జమ ● కుట్రలు చేసిన వాళ్లకు శాస్తి తగిలింది ● కాంగ్రెస్ కు గట్టిగా బుద్ధి చెప్పండి ● ప్రజాస్వామ్యాన్ని రక్షించండి ● రాష్ట్ర మంత్రి హరీష్ రావు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: రైతుబంధు విషయంలో న్యాయమే గెలిచిందని రాష్ట్ర ఆర్థిక ,ఆరోగ్య ,వైద్య శాఖల మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేకి అని మండిపడ్డారు. శనివారం ఆయన పాలకుర్తి తో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన ఎన్నికల ప్రచార సభలు మరియు రోడ్ షోలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ తమ ప్రభుత్వం రైతుల పక్షమని స్పష్టం చేశారు. అయితే అవసరానికి డబ్బులు రాకుండా, రైతుబంధు పడకుండా కాంగ్రెస్ వాళ్లు చివరి వరకు ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. అయినా ఎన్నికల కమిషన్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో అంతా మంచి జరిగిందని తెలియజేశారు. కాంగ్రెస్ కాళ్లల్ల కట్టెబెట్టినా రైతుబంధుకు లైన్ క్లియర్ ధర్మమే గెలిచింది అనడానికి నిదర్శనమని మంత్రి హరీశ్రావు వివరించారు.కాంగ్రెసోళ్లు ఈ దఫా రైతుబంధు వెయ్యొద్దని లొల్లివెట్టింద్రని, అంతటితో ఆగక రైతుబంధు వేయకుండా తెలంగాణ ప్రభుత్వాన్ని అడ్డుకోవాని ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేసింద్రని మంత్రి హరీశ్రావు విమర్శించారు. అంతేగాక కాంగ్రెస్ నేతలు రైతుబంధు దండుగ అన్నరని మంత్రి చెప్పారు. పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఇంకో అడుగు ముందుకేసి సీఎం కేసీఆర్ రైతుబంధు పేరుతో రైతులకు బిచ్చమేస్తున్నడని మాట్లాడిండని, రైతులను అవమానించిండని మంత్రి హరీశ్రావు గుర్తుచేశారు.రైతుబంధును అడ్డుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసినా ఇయ్యాల ఎన్నికల సంఘం నుంచి రైతులకు శుభవార్త వచ్చిందని ఆయన తెలిపారు. రైతుల ఖాతాల్లో రైతుబంధు నిధులు వేసుకోవచ్చని ఎన్నికల కమిషన్ చెప్పిందని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేసినా దేవుడు మన పక్షాన ఉన్నాడని, ధర్మమే గెలిచిందని వ్యాఖ్యానించారు.ఇయ్యాల రెండో శనివారం, రేవు ఆదివారం కాబట్టి బ్యాంకులకు సెలవు ఉన్నదని, సోమవారం పొద్దున చాయితాగే టైమ్కల్లా రైతుబంధు నిధులు పడగానే మీ సెల్ ఫోన్లు టింగ్ టింగ్ మని మోగుతాయని మంత్రి హరీశ్రావు చెప్పారు. ఇప్పుడు అర్థమైంది కదా కాంగ్రెస్ రైతు వ్యతిరేక పాలన చేస్తదని అంటూ గుర్తు చేశారు. తాము మొదటి నుంచి చెబుతూనే ఉన్నామని, పార్టీ ఇచ్చే హామీలన్నీ శుద్ధ అబద్ధమని వ్యాఖ్యానించారు. ఇలాంటి పార్టీ తెలంగాణలో ఉండటం మన దౌర్భాగ్యం అని చెప్పారు. ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను మంత్రి హరీష్ రావు కోరారు. 24 గంటల కరెంటు పై కూడా అబద్ధాలు చెబుతున్నారని, కర్ణాటకలో ఇచ్చిన హామీలేకే దిక్కు లేదని, ఇంకా తెలంగాణలో ఏమి వెలగబెడతారని సూటిగా ప్రశ్నించారు. దొడ్డి దారిన శుష్క వాగ్దానాలతో ప్రజలను మోసం చేసి అయినా సరే అధికారంలోకి రావడమే ఆ పార్టీ లక్ష్యంగా కనిపిస్తుందని మండిపడ్డారు.

# జెండర్ అసమానతలకు వ్యతిరేకంగా ప్రచార కార్యక్రమాలు



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ వారు జెండర్ అసమానత్వ సమస్యలు ఎదుర్కోవడం కొరకు నిర్మాణాత్మకమైన వ్యూహాలను అమలు చేయడం కొరకు స్వయం సహాయక సంఘాలు, ఇతర ప్రభుత్వ విభాగాలు, వివిధ స్వచ్ఛంద సంస్థలు /పౌర సమాజ సంస్థలు (సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్స్) అనుసంధానంతో ఈ నెల 25 నుండి డిశంబర్ 22 వరకూ అన్ని రాష్ట్రాలలో జెండర్ వివక్షతకు వ్యతిరేకంగా జాతీయ ప్రచారం నిర్వహించాలని సూచించారని గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ సిఇఓ ఏఎండి ఇంతియాజ్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఢిల్లీ లో గౌరవ కేంద్ర మంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి, ఫగ్గన్ సింగ్ కులస్తే లు గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శనివారం ప్రారంభించారు. విజయవాడ లోని గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ రాష్ట్ర కార్యాలయంలో శనివారం జెండర్ కాంపియన్ పోస్టర్ ను ఇంతియాజ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ ఈ సంవత్సరం నిర్వహించే ప్రచార ఇతివృత్తము భయం, వివక్ష హింస లేకుండా గౌరవప్రదమైన జీవితానికి నిర్మాణాత్మక అడ్డంకులను పరిష్కరించడం ద్వారా, జెండర్ యొక్క అసమానతలను పరిష్కరించడం ద్వారా మహిళలు జెండర్-వైవిధ్య వ్యక్తుల యొక్క హక్కులను కాపాడటం, సంస్థలను ముందుకు తీసుకువెళ్ళడం. రాష్ట్రంలో జెండర్ అసమానత్వ సమస్యలపై ప్రచారం కొరకు రాష్ట్రం లోని రూరల్ లైవ్ లీ హుడ్ మిషన్ లలో వివిధ ప్రభుత్వ విభాగాలు, వివిధ స్వచ్ఛంద సంస్థలు / సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్ లతో ఒక రాష్ట్ర స్థాయి కోర్ కమిటీ ఏర్పాటు చేసుకుని వారితో రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ నిర్వహించి, ప్రణాళిక రూపొందించి అన్ని డిపార్ట్ మెంట్ ల ద్వారా జెండర్ ఆధారిత వివక్ష మీద ప్రచారం నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశామన్నారు.

# ప్రచారంలో దూసుకెళ్తున్న జలగం



● ఆలోచించండి ...ఆశీర్వదించండి ● చందాలు దందాలు చేసే నాయకులు కావాలా....? ● అరాచకాలు సృష్టించే నాయకులు కావాలా.....? ● భావితరాల భవిష్యత్తుకు బాటలు వేయాలన్నదే నా నినాదం ● ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఎమ్మెల్యే అభ్యర్థి జలగం

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,సూర్య (మేజర్ న్యూస్) : కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఎమ్మెల్యే అభ్యర్థి సింహం గుర్తుపై పోటీ చేస్తున్న జలగం వెంకటరావు కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలం లోని సింగరేణి ప్రాంతం, గౌతంపూర్,రుద్రంపూర్,దన్ బాద్ తండా, దన్ బాద్, 4- ఇంక్లైన్, 3- ఇంక్లైన్ లో, కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని : 6,7,8,9,10,11,12,31 వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దీనిలో భాగంగా రుద్రంపూర్ లోని అమరవీరుల స్థూపానికి పూలమాలవేసి ప్రచారాన్ని ప్రారంభించారు. ఆయా గ్రామాల ప్రజలు పూల వర్షం కురిపిస్తూ మంగళ హారతులతో స్వాగతాలు పలుకుతూ వేలాది మంది కార్యకర్తలు ర్యాలీగా ప్రచారంలో పాల్గొన్నారు. తన గెలుపు కోసం కృషి చేసేందుకు పలు పార్టీల నుండి వచ్చిన ముఖ్య నాయకులకు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి జలగం వెంకటరావు మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు 2009 నుంచి2014 వరకు పరిపాలించిన ఎమ్మెల్యేల పాలన చూశారు. 2018 నుంచి 2023 వరకు పరిపాలించిన ఎమ్మెల్యేను చూశారు కానీ 2014 నుంచి 2018 వరకు కేవలం నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఎవ్వరు చేయలేని అభివృద్ధి కార్యక్రమాలన్నీ చేసి ప్రజలకు స్పష్టంగా కనపడేలా చేశానన్నారు. కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు బాగా చైతన్యవంతులు ఎవరి పాలన ఎలా ఉందో వారికి బాగా తెలుసని ఈనెల 30న జరిగే ఎన్నికలలో మంచి నిర్ణయం తీసుకుంటారని ఎవరు గెలిస్తే అభివృద్ధి జరుగుతుందో ప్రజలు ఆలోచించుకోవాలని తెలిపారు. జలగం ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతల ఎలా ఉన్నాయో ప్రజలకు కళ్ళకు స్పష్టంగా కనబడ్డాయని కానీ ఇప్పుడు ఎలా ఉందో ప్రజలకు బాగా తెలుసని, ఇక కొంతమంది నాయకులు గెలిస్తే చందాలు దందాలు మళ్ళీ మొదలై వీధి వ్యాపారాల దగ్గర నుంచి కార్పోరేట్ స్థాయి వ్యాపారల వరకు కూడా ఈ చందాలు దందాలుఉంటాయి.అదే జలగం వెంకట్రావు గెలిస్తే ఇలాంటివి ఏమీ నడవని కొంతమంది కట్టగట్టుకుని తనపై ఇష్టం వచ్చిన రీతిలో దుష్ప్రచారాలు చేస్తున్నారని అయినా ఇలాంటి దుష్ప్రచారాలు చేసేవారికి వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని తెలిపారు. జలగం వెంకట్రావు అనే వ్యక్తి వ్యక్తిగత విమర్శలు ఎప్పుడూ చెయ్యరు చెయ్యలేదు. జలగం వెంకటరావు నినాదం ఒక్కటే అభివృద్ధి భావితరాల భవిష్యత్తుకు బాటలు వేయాలన్నదే తన తపన అభివృద్ధి అంటే సిసి రోడ్లు డ్రైనేజీలు వేసుకుంటే సరిపోదని ఉపాధి ఉద్యోగాలు కల్పించుకోవాలని ఉద్యోగాలకు బయట దేశాలు రాష్ట్రాలు వెళ్లకుండా కొత్తగూడెం లోనే ఎంతోమంది ఉద్యోగులు వచ్చి పనిచేసేలా అభివృద్ధి చేసుకోవాలని జలగం వెంకట్రావు తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఊకంటి గోపాలరావు. మాజీ ఎంపీపీ కేస్లీ. సోప్పూరి క్రాంతి. ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

